

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం ద్వారా ఐదేళ్లలో విద్య కోసం రూ.40 వేల కోట్లు, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.50 వేల కోట్లు వెచ్చిస్తూ రైతు కుటుంబాలు, వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తోంది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శనివారం 11.07.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 80 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# కొరియా పెట్టుబడులకు ఏపీ గ్లోబల్ పిలుపు

- ఈవీ, ఎలక్ట్రానిక్స్, షిప్‌బిల్డింగ్ రంగాల్లో పెట్టుబడుల వేట
- సియోల్‌లో కొరియా దిగ్గజాలతో మంత్రి లోకేష్ వరుస భేటీలు
- శ్రీసిటీ, పుంగనూరు, తీరప్రాంతాల పారిశ్రామిక అవకాశాల ప్రదర్శన





**సియోల్ (సౌత్ కొరియా):** సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 కింద ఆంధ్రప్రదేశ్ లో విస్తృతమైన ఆటోమోటివ్ ఈవీ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం, ఇందులో కొరియన్ సంస్థలు భాగస్వామ్యం వహించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. కొరియా ఆటో ఇండస్ట్రీస్ కోఆపరేషన్ ఏజెన్సీ ఛైర్మన్ టేక్-సుంగ్ లీ నేతృత్వంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఈవీ ఎకో సిస్టమ్ అభివృద్ధిలో భాగంగా పూర్తి ఏపీఎస్ఆర్టీసీ ఫ్లీట్ విద్యుదీకరణ, గ్రీన్ కారిడార్లలో ప్రతి 30 కి.మీ.కు ఛార్జింగ్ స్టేషన్లు, ఈ-మొబిలిటీ నగరాలకు ఈవీ ఆర్‌డడీ గ్రాంటు, పుంగనూరు ఈవీ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈవీ మాగ్నెట్‌ల కోసం ఏపీలో కేంద్రప్రభుత్వ సహకారంతో రేర్ ఎర్త్ కారిడార్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ లో 100 కి.మీ.ల పరిధిలో ఆటోమోటివ్ విడిభాగాల ఎకోసిస్టంను అభివృద్ధి చేస్తున్నాం, ఇందులో కియా, దాని అనుబంధ సంస్థలతోపాటు అశోక్ లేలాండ్, ఇసుజీ మోటార్స్, హీరో మోటో కార్ప్, అమర్ రాజా, అపోలో టైర్స్, భారత్ ఫోర్జ్ వంటి ప్రధాన సంస్థలు అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అశోక్ లేలాండ్ సంస్థ ?2,500 కోట్లతో లిథియం అయాన్ ఈ-బస్ ప్లాంట్ ఏర్పాటుచేస్తోందని తెలిపారు.

కియా విజయగాథ మా కమిట్ మెంట్, శక్తి, సామర్థ్యాలకు నిదర్శనం. కియా క్లస్టర్ (అనంతపురం) సమీపాన ఒకటి, శ్రీసిటీ--చిత్తూరు--తిరుపతి కారిడార్ వెంబడి మరొక ప్రత్యేక కొరియన్ ఆటో కాంపోనెంట్స్ పార్క్‌లు అభివృద్ధి

2లో

## షిప్‌బిల్డింగ్ హబ్‌గా ఏపీ లక్ష్యం

- హెచ్‌డీ కొరియాను రాష్ట్రానికి ఆహ్వానించిన లోకేష్
- డీప్‌వాటర్ పోర్టులు, ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ ప్రధాన ఆకర్షణ
- ఏపీ అవకాశాలను పరిశీలిస్తామన్న సంస్థ ప్రతినిధులు

2 లో ▶

## కుకూ తయారీకి ఏపీ రెడీ

- స్కిల్డ్ వర్క్‌ఫోర్స్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు అందుబాటులో
- శ్రీసిటీ, తిరుపతిలో పెట్టుబడులకు ఆహ్వానం
- భారత తయారీ కేంద్రంగా ఏపీ బలాలను వివరించిన లోకేష్

2 లో.. ▶



## కడపలో కొవిడ్ అలర్ట్

- ఐదు కేసులు గుర్తింపు.. ఇద్దరి మృతి
- వైరస్ స్వరూపంపై జీనోమ్ పరీక్షల కోసం ఎదురుచూపు
- జ్వరం, దగ్గు లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచన

**కడప (జర్నలిస్ట్ ఫైల్) :** వైఎస్సార్ కడప జిల్లాలో కొవిడ్ పాజిటివ్ కేసులు మళ్లీ నమోదవుతుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంటోంది. ఇప్పటివరకు జిల్లాలో ఐదు కొవిడ్ పాజిటివ్ కేసులు గుర్తించినట్లు సమాచారం. వీరిలో ఇప్పటికే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది. అయినప్పటికీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ లేదా రాష్ట్ర ప్రజారోగ్య శాఖ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడకపోవడం విమర్శలకు దారితీస్తోంది. మిగతా 2లో...

## నీటికి నిధులు... దుష్ప్రచారానికి కొరడా

- తాగునీటికి రూ.11,166 కోట్ల గ్రీన్‌సిగ్నల్
- గ్రామీణ నీటి పథకాలకు కేబినెట్ ఆమోదం
- సోషల్ మీడియా దుర్వినియోగంపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- అభివృద్ధి, సంక్షేమానికి 30కిపైగా కీలక నిర్ణయాలు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 30కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో 10 మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ అమలుకు రూ. 9,355 కోట్లకు, తీవ్ర నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో 2,943 తాగునీటి పనులకు మిగతా 2లో...

### సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉక్కుపాదం

- అసత్యప్రచారం, వ్యక్తిత్వ హననంపై కఠిన చర్యలు
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్‌కు కేబినెట్ ఆమోదం

3 లో

## ఖరీఫ్‌కు ఎరువుల భరోసా

- రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా యూరియా, డీఏపీ నిల్వలు
- జిల్లాల వారీగా బఫర్ స్టాక్‌తో ప్రభుత్వం అప్రమత్తం
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జులై 10వ తేదీ నాటికి 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను నిల్వ ఉంచామని, ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని మిగతా 2లో...

## ఐఐటీ-నీట్ కలలకు ప్రభుత్వ తోడు

- సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు ఎక్సలెన్సీ సెంటర్లకు కేబినెట్ ఆమోదం
- ఇంటర్‌తో పాటు ఐఐటీ, నీట్, జేఈఈలకు ఉచిత శిక్షణ
- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

2 లో



## హంద్రీ-నీవా పనులు వేగవంతం చేయాలి



- మెయిన్ కెనాల్ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం
- ఖాళీ చెరువులు నింపేలా సమగ్ర కార్యాచరణకు సూచన
- రాయలసీమకు తాగు, సాగునీరు అందించడమే లక్ష్యం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** హంద్రీ-నీవా సుజల స్రవంతి మెయిన్ కెనాల్ మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌తో శుక్రవారం సమావేశమైన మంత్రి, హంద్రీ-నీవా సుజల స్రవంతి మెయిన్ కెనాల్ నిర్మాణ పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి నీటి సరఫరాను ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులను కోరారు.

ఈ కెనాల్ ద్వారా కేవీ పల్లి, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి, రాయచోటి, పీలేరు, చిత్తూరు ప్రాంతాలకు తాగునీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. మిగతా 2లో...



## విశాఖకు ఎన్ఐఏ స్పెషల్ కోర్టు

- ఉగ్ర, జాతీయ భద్రత కేసుల వేగవంత విచారణకు కేబినెట్ ఆమోదం
- ప్రత్యేక జడ్జితో పాటు 16 మంది సిబ్బందికి గ్రీన్‌సిగ్నల్
- హైకోర్టులో కొత్త రిజిస్ట్రార్ పోస్టు సృష్టికి మంత్రివర్గం ఓకే

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో మిగతా 2లో...

## రాష్ట్రానికి మరో 100 ఎంబీబీఎస్ సీట్లు

- కడపకు 75, నెల్లూరుకు 25 అదనపు సీట్లకు ఎన్ఎంసీ అనుమతి
- వైద్య విద్య విస్తరణలో మరో కీలక ముందడుగు
- మంత్రి సత్యకుమార్ ప్రత్యేక పర్యవేక్షణ ఫలితం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్య విస్తరణకు మరో కీలక ముందడుగు పడింది. 2026-27 విద్యా సంవత్సరానికి అదనంగా కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో 75, నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 25 ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) లెటర్ ఆఫ్ పర్మిషన్ (ఎల్ఓపీ) మంజూరు చేసింది. దీంతో రాష్ట్రానికి మొత్తం 100 అదనపు ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటనలో తెలిపారు.

ఎన్ఎంసీ తాజా అనుమతితో కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 175 నుంచి 250కు పెరిగింది. నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ల సంఖ్య 175 నుంచి 200కు చేరుకుంది. ఈ పెంపుతో రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. మిగతా 2లో...



## ప్రజల మధ్యే ఉండండి..

- జనసేన ప్రజాప్రతినిధులకు పవన్ మార్గదర్శనం
- ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- పార్టీ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** జనసేన నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టడం తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు. గురువారం రాత్రి పవన్ విజయవాడలో పార్టీ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. 2లో...

## ఈవీల జోరు... రిజిస్ట్రేషన్ల హోరు!



- ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కమర్షియల్ వాహనాల నమోదులో 33 శాతం వృద్ధి
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లే పెరుగుదలకు ప్రధాన కారణం
- సుస్థిర, పర్యావరణహిత రవాణా దిశగా రాష్ట్రం ముందడుగు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో కమర్షియల్ వాహనాల నమోదులో నమోదైన గణనీయమైన వృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వాహనాల నమోదు పెరుగుదలకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రికి వెల్లడించారు.

నెలవారీ ఆర్థిక నివేదిక ప్రకారం, 2026 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రాష్ట్రంలో కొత్త కమర్షియల్ వాహనాల మిగతా 2లో...

# ఈవీ తయారీకి ఏపీ రెడీ



- మోటివ్ లింక్‌కు శ్రీసిటీలో పెట్టుబడుల ఆహ్వానం
- విద్యుత్, నీరు, లాజిస్టిక్స్‌తో సిద్ధంగా ఉన్న మౌలిక వసతులు
- రక్షణ, అంతరిక్ష రంగాల్లోనూ అవకాశాలను సూచించిన లోకేష్

**సియోల్ (సౌత్ కొరియా):** దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్, పాసివ్ కాంపొనెంట్స్ తయారీ సంస్థ మోటివ్ లింక్ సీఈవో కిమ్ కి-హాన్, ఇంటర్నేషనల్ సేల్స్ అండ్ రీసెర్చ్ జనరల్ మేనేజర్ బైద్య శర్మతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ లో భేటీ అ-య్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఈవీ విడిభాగాలు , SMD/PBA ఉత్పత్తి, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్, ఇతర జుం మాగ్నెటిక్స్ విడిభాగాలు తయారు చేసే యూనిట్ ను ఏర్పాటు చేయండి. ఇందుకు అవసరమైన విద్యుత్, నీరు, లాజిస్టిక్స్ వంటి మౌలిక సదుపాయాలతో కూడిన భూమి శ్రీసిటీలో సిద్ధంగా ఉంది. ఏపీలోని స్పేస్ సిటీ, స్కైరూట్, ాావీజూ వంటి రక్షణరంగ తయారీ యూనిట్లలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి. MCNEX, సోలమ్, LG ఎలక్ట్రానిక్స్, LG కెమ్ వంటి ఇతర కొరియన్ కంపెనీలతో పాటు శ్రీసిటీలో మోటివ్ లింక్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మోటివ్ లింక్ సీఈవో కిమ్ కి-హాన్ మాట్లాడుతూ... భారతదేశంలో గ్రీన్‌ఫీల్డ్ జుం-కాంపోనెంట్స్ (ట్రాన్స్‌ఫార్మర్లు/ DC కన్వర్టర్లు) ప్లాంట్ కోసం స్టెర్లింగ్ టూల్స్‌తో ఒక టెక్-లైసెన్స్ జాయింట్ వెంచర్ ను మోటిలింక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తమిళనాడులోని చెన్నైలో సెప్టెంబర్ 2025లో స్థాపించిందని తెలిపారు. భారత్ లో తమ సంస్థ మొదటి స్వతంత్ర ప్లాంట్ తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్-ఒరగడమ్-చెన్నై ఆటో క్లస్టర్‌లో ఉందని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కిమ్ కి-హాన్ తెలిపారు.

## గ్రామీణ ప్రగతికి కేంద్రం భారీ చేయూత..



- ఏపీకి రూ.422 కోట్ల పీఎంజీఎస్‌వై నిధులు
- దేశంలో రెండో స్థానానికి ఏపీ.. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన సాదినేని యామిని శర్మ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీవీ+ఈ) కింద ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

2014 నుంచి 2026 వరకు గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ. 3,950 కోట్లకు పైగా నిధులు విడుదల చేసిందని, వాటితో సుమారు 7,800 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టినట్లు పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి పీఎంజీఎస్‌వై నాలుగో విడత కింద రూ. 422.10 కోట్లను మంజూరు చేయగా, 18 జిల్లాల్లో 146 గ్రామీణ రహదారులు (347.39 కి.మీ.), 19 వంతెనల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో పీఎంజీఎస్‌వై అమలులో 19వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వ పర్యవేక్షణతో దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని ఆమె పేర్కొన్నారు. ప్రాజెక్టుల నాణ్యత, పనుల పూర్తి, పారదర్శక ఆర్థిక నిర్వహణలో రాష్ట్రం విశేష పురోగతి సాధించిందన్నారు.

'వికసిత్ భారత్-గ్రామ్-జి' పథకం కింద రూ. 7,707.21 కోట్ల నిధుల కేటాయింపుతో దేశంలో మూడో స్థానం, తొలి విడతగా రూ. 1,414.16కోట్ల విడుదలలో రెండో స్థానాన్ని రాష్ట్రం దక్కించుకుందని యామిని శర్మ తెలిపారు. మారుమూల గ్రామాలు, వ్యవసాయ మార్కెట్లకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె అన్నారు.

## బాధ్యతారాహిత్యంపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం



- విజయవాడ జీజీహెచ్ డిప్యూటీ సీఎంఆర్‌వో సరెండర్
- మహాప్రస్థానం సర్వీస్ ప్రొవైడర్‌కు షోకాజ్ నోటీసు
- మృతదేహం తరలింపునకు మహాప్రస్థానం అంబులెన్స్ అందించడంలో వైఫల్యం.. మంత్రి సత్యకుమార్ కన్నెర్ర

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో మృతదేహాన్ని ప్రభుత్వ మహాప్రస్థానం అంబులెన్స్ ద్వారా స్వస్థలానికి తరలించడంలో జరిగిన నిర్లక్ష్యంపై రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ విష్ణువర్ధన్ విచారణ నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకున్నారు.

గత నెల 30న విజయవాడ కొత్త ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన వ్యక్తి మృతదేహాన్ని ప్రభుత్వ మహాప్రస్థానం అంబులెన్స్ ద్వారా తరలించాల్సి ఉండగా, ఆసుపత్రిలో అంబులెన్స్ అందుబాటులో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు ఆ సేవ అందలేదు. దీంతో వారు రూ. 5,200 చెల్లించి ప్రైవేట్ అంబులెన్స్‌లో తిరువూరుకు మృతదేహాన్ని తరలించాల్సి వచ్చింది. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారు.

మంత్రి ఆదేశాల మేరకు గురువారం ఆసుపత్రిని సందర్శించిన డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ సంబంధిత రికార్డులను పరిశీలించి, సిబ్బందిని విచారించారు. ప్రాథమిక విచారణలో బాధిత కుటుంబానికి మహాప్రస్థానం అంబులెన్స్ సమకూర్చడంలో డిప్యూటీ సీఎంఆర్‌వో డాక్టర్ మంగాదేవి విఫలమైనట్లు తేలిందని వెల్లడించారు. దీనితో ఆమెను మాతృశాఖకు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అదే సమయంలో మహాప్రస్థానం అంబులెన్స్ సేవలను నిర్వహిస్తున్న ఐహెచ్‌జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ప్రకారం అంబులెన్స్ సేవలను సక్రమంగా నిర్వహించడంలో సంస్థ విఫలమైందని డీఎంఈ గుర్తించారు. వివరణ అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉక్కుపాదం

- అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననంపై కఠిన చర్యలు
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్‌కు కేబినెట్ ఆమోదం
- మహిళలు, బాలికలపై సైబర్ వేధింపుల విషయంలో రాజీపడబోమన్న ప్రభుత్వం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననం, మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలను ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సోషల్ మీడియా దుర్వినియోగంపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం దెబ్బతినేలా సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం, వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలు విధానాలకే పరిమితం కావాలని, వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు, మైనర్లపై జరుగుతున్న సైబర్ వేధింపుల విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు.

సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్ర స్థాయిలో సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్, మహిళలు, బాలికలపై సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. వ్యక్తిత్వ హననం, దుష్ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా ఖాతాలను గుర్తించేందుకు అత్యాధునిక డిజిటల్ ఫోరెన్సిక్ సాంకేతికతను వినియోగించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులకు, ముఖ్యంగా ఎస్‌హెచ్‌వోలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు సైబర్ నేరాల విచారణకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించనున్నట్లు వెల్లడించారు.

దేశంలోని ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాల్లో అమలులో ఉన్న చట్టాలు, నియంత్రణ విధానాలను అధ్యయనం చేసి రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా చట్టపరమైన, పరిపాలనా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైతే నేరస్థులను జైలుకు పంపేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రభుత్వం గౌరవిస్తుందని, అయితే ఆ స్వేచ్ఛ పేరుతో అశ్లీలత, అసత్య ప్రచారం, మహిళల గౌరవానికి భంగం కలిగించడం, సామాజిక విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పేర్కొన్నారు.

అనంతరం మంత్రివర్గం పర్యాటకం, పరిశ్రమలు, వ్యవసాయం, జలవనరులు, సాంఘిక సంక్షేమం, న్యాయ, రెవెన్యూ, పురపాలక, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 35 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. గురుకులాల్లో ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ కోసం మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, పలు పారిశ్రామిక పెట్టుబడులకు ప్రోత్సాహకాలు, తాగునీటి పథకాలు, లాజిస్టిక్స్ పార్కులు, పర్యాటక ప్రాజెక్టులు, అమరావతి ప్రాంతానికి సంబంధించిన కీలక ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు వివరించారు.

# అమరావతిలో శాంసంగ్ ఆర్ & డీ విభాగాన్ని ఏర్పాటుచేయండి

- శాంసంగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ జో యున్ తో మంత్రి లోకేష్ భేటీ



**సియోల్ (సౌత్ కొరియా):** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఎఫైర్స్) యంగ్ జో యున్ గ్లోబల్ పబ్లిక్ ఎఫైర్స్ హెడ్ నామ్ సూ పార్క్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని 10 GW డేటా-సెంటర్ పైప్‌లైన్‌ను కేంద్రంగా చేసుకుని, డేటా సెంటర్లు, సర్వర్ తయారీ, సర్వీసింగ్‌తో కూడిన పూర్తి AI-కంప్యూట్ స్టాక్ కోసం భారత్ లో ఆంధ్రప్రదేశ్‌ను శాంసంగ్ కేంద్రంగా మార్చాల్సిందిగా కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ-రెడీ హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను సంయుక్తంగా అభివృద్ధి చేయడంతోపాటు ఏపీలో AI-సర్వర్ తయారీని లోకలైజ్ చేయడానికి ముందుకు రండి. ఏపీలో ఒక డిస్‌ప్లే ఫ్యాబ్ ను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించండి. విశాఖపట్నంలోని ISM OSAT క్లస్టర్‌ను కేంద్రంగా చేసుకుని, ఆంధ్రప్రదేశ్‌లో కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మొబైల్స్ కోసం ఒక ాూూ సదుపాయాన్ని ఏర్పాటుచేసే అవకాశాలను అన్వేషించండి. రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు మద్దతుగా, ఆంధ్రప్రదేశ్‌లో మొబైల్, డివైస్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి.

అమరావతి రాజధాని నగరం, పారిశ్రామిక మౌలిక సదుపాయాల నిర్మాణంలో శాంసంగ్ భాగస్వామి కావాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ 133-క్యూబిట్ IBM క్వాంటం సిస్టమ్ టూపై పరిశోధన చేయడానికి, శాంసంగ్ యొక్క ఆర్‌డడీ విభాగాన్ని అమరావతి క్వాంటం వ్యాలీలోకి తీసుకురండి. శాంసంగ్ తన బహుళ విభాగాలకు నిలయంగా ఉండేలా ఒక ప్రత్యేక 'శాంసంగ్ సిటీ'ని ఏపీలో నిర్మించాల్సిందిగా మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఎఫైర్స్) యంగ్ జో యున్ మాట్లాడుతూ... ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని అన్నారు.

# సెప్టెంబర్ 1న 'చలో విజయవాడ'కు ఏపీసీపీఎస్ఈఏ పిలుపు

- సీపీఎస్ ఉద్యోగులతో భారీ ర్యాలీ, సభ నిర్వహణ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చిన రోజైన సెప్టెంబర్ 1ను 'బ్లాక్ డే'గా నిర్వహిస్తూ, అదే రోజు విజయవాడలో భారీ ర్యాలీ, సభ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ాూాజూాజూ) రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ సతీష్, ప్రధాన కార్యదర్శి సీఎం దాస్ ప్రకటించారు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత ప్రభుత్వ సేవలో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలైన సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ అమలు, మెమో-57 ద్వారా కొంతమంది ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణ వంటి నిర్ణయాలను వారు ప్రస్తావించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం ఇప్పటికీ ప్రకటించలేదని, గత ప్రభుత్వంలో సీపీఎస్ ఉద్యోగులపై నమోదైన కేసులను ఉపసంహరించాలన్న హామీ కూడా అమలుకాలేదని సంఘం నేతలు పేర్కొన్నారు. ఫ్యామిలీ పెన్షన్ జీవో--121లో సవరణలు చేయడంతో పాటు సీపీఎస్ ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జరిగే 'చలో విజయవాడ' ర్యాలీ, సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విలేకరులను,ఓటర్లను సైతం దురుసుగా ప్రవర్తించిన బిఎల్ఓ పై చర్యలు తీసుకోవాలి

- తాసిల్దార్,ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** బాధ్యత గల ఒక అధికారి ఓటర్ల సవరణ(సర్) ప్రోగ్రాంలో నిర్లక్ష్యంగా దురుసుగా ఓటర్లను మరియు విలేకరిని సైతం దురుసుగా ప్రవర్తించిన బిఎల్ఓ పై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక విలేకరులు అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామం నందు వార్డులో ఉన్న ఓటర్లను మరియు విలేకరిని ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా సమాచారం కోసం ఆ వార్డు బిఎల్ఓ చంద్ర ను ఫోనులో సంప్రదించాలనుకున్న విలేకరిని దురుసుగా మాట్లాడడమే కాకుండా మాట్లాడుతున్నంగనే నిర్లక్ష్యంగా ఫోన్ కట్ చేసిన బిఎల్ఓ పై చర్యలు తీసుకోవాలని బి.మఠం తాసిల్దార్ మరియు ఎంపీడీవోలకు స్థానిక విలేకరుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆవుల దస్తగిరి నాయుడు,అధ్యక్షులు సారె రామానాయుడు,ప్రధాన కార్యదర్శి పత్తి సురేష్ శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగింది. విధి నిర్వహణలో ఉన్నటువంటి బిఎల్ఓ ఆ వార్డులో ఉన్నటువంటి ఓటర్లను సయితం దురుసుగా మాట్లాడటమే కాకుండా యక్ష ప్రశ్నలన్నీ వేసి ఓటర్లను తికమక పరుస్తూ,ఆయనకు సమాధానం చెప్పలేక ఈ ఓటు కూడా మాకు వద్దులే అనేశీత విసుగు తెప్పిస్తున్న బి ఎల్ ఓ పై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక విలేకరులు మండల అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలియజేశారు. అదే కాకుండా రామాలయం వద్ద కూర్చుని అందర్నీ అక్కడికే పిలిపించుకొని ఓటర్లను దురుసుగా మాట్లాడుతూ అందరితో వాదనలకు తిరుగుతూ ఉండటాన్ని వారు తీవ్రంగా దుయ్యబుట్టారు. ఇతను సోమిరెడ్డిపల్లె-1 సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేయుచున్న సమయంలో కూడా అక్కడికి వచ్చిన వారిని కూడా ఇలాగే ప్రవర్తించేవాడని అక్కడ పనిచేయుచున్న కొందరు సమాచారం అందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బి ఎల్ ఓ చంద్ర పై చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వారా ఫిర్యాదు చేశారు.

## మాటల కంటే ఫలితాలే గొప్పవి...
## గ్రామీణాభివృద్ధికి దిశానిర్దేశంగా ఆంధ్రప్రదేశ్ రెండో ర్యాంకు



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):** దేశ అభివృద్ధికి గ్రామాలే పునాది. గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. ఆ బలానికి ప్రధాన ఆధారం మౌలిక సదుపాయాలు. అందులోనూ నాణ్యమైన రహదారులు గ్రామీణ జీవన విధానాన్ని మార్చగల శక్తివంతమైన సాధనం. ఒక గ్రామానికి రహదారి చేరితే విద్యకు మార్గం తెరుచుకుంటుంది, వైద్యం అందుబాటులోకి వస్తుంది, రైతు పంటకు మార్కెట్ దగ్గరవుతుంది, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి. ఈ భావనతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన గ్రామీణ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది.

ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా రెండో ర్యాంకు సాధించడం రాష్ట్రానికి గర్వకారణం. ఇది కేవలం గణాంకాల్లో నమోదైన విజయమే కాదు; గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రదర్శించిన కార్యాచరణకు లభించిన గుర్తింపుగా భావించవచ్చు.

ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామీణ రహదారుల నిర్మాణం, పెండింగ్ పనుల పూర్తి, నాణ్యతా ప్రమాణాల అమలు, పారదర్శక పర్యవేక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం లభించిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. తరచూ సమీక్షలు నిర్వహించడం, అధికార యంత్రాంగంతో సమన్వయం పెంపొందించడం, నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం వంటి పరిపాలనా విధానాలు అమలు వేగాన్ని పెంచినట్లు అధికారులు వివరిస్తున్నారు.

అయితే ఈ విజయం ఒక్క నాయకత్వానిదే కాదు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇంజినీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా చేసిన కృషి దీనికి బలమైన పునాది. సమర్థ నాయకత్వం, సమర్థవంతమైన అమలు, క్రమబద్ధమైన పర్యవేక్షణ కలిసివస్తే ప్రభుత్వ పథకాలు ఆశించిన ఫలితాలు సాధిస్తాయని ఈ విజయగాథ మరోసారి నిరూపించింది.

గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రభావం ప్రజల దైనందిన జీవితంలో స్పష్టంగా కనిపిస్తుంది. రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం పొందుతున్నారు. విద్యార్థులకు విద్యాసంస్థలకు చేరుకోవడం సులభమవుతోంది. అత్యవసర వైద్య సేవలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార, ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తున్నాయి. ఒక రహదారి నిర్మాణం కేవలం ప్రయాణ సౌకర్యానికే పరిమితం కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరిని అందించే సాధనంగా మారుతోంది. దేశంలో రెండో ర్యాంకు సాధించడం విశేష విజయమే అయినప్పటికీ దానిని నిలబెట్టుకోవడం మరింత పెద్ద సవాలు. ఇప్పటికే నిర్మించిన రహదారుల నిర్వహణ, ఇంకా అనుసంధానం లేని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం, నాణ్యతను నిరంతరం కాపాడడం, పనుల అమలులో పారదర్శకతను కొనసాగించడం వంటి అంశాలపై ప్రభుత్వం సమాన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో మొదటి స్థానాన్ని లక్ష్యంగా చేసుకుని మరింత సమర్థవంతమైన కార్యాచరణను కొనసాగిస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలిచే అవకాశాలు మెరుగవుతాయి.

అభివృద్ధి గురించి చెప్పే మాటల కంటే ప్రజల జీవితాల్లో కనిపించే మార్పులే నిజమైన ప్రమాణాలు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో ఆంధ్రప్రదేశ్ సాధించిన రెండో ర్యాంకు గ్రామీణాభివృద్ధి దిశగా సాగుతున్న ప్రయత్నాలకు ఒక సానుకూల సంకేతం. ఈ విజయాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతర ప్రాధాన్యం ఇస్తే, రాష్ట్ర ప్రగతి మరింత వేగవంతం కావడం ఖాయం.

## పీసీబీలకు ఏపీనే గమ్యం!



- ఎండ్-టు-ఎండ్ పీసీబీ క్లస్టర్ నిర్మాణానికి షిన్‌హ్యూప్ సహకారం కోరిన లోకేష్
- నాయుడుపేటలో రూ.1,595 కోట్లతో మెగా తయారీ యూనిట్
- 2,170 మందికి ఉద్యోగాలు కల్పించనున్న ప్రాజెక్టు

**సియోల్ (సౌత్ కొరియా):** ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీలో పేరెన్నికగన్న షిన్‌హ్యూప్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్ టేహూ కిమ్, ఇంజనీరింగ్ అడ్వైసివ్ షిబ్లీ అహమ్మద్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... షిన్‌హ్యూప్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీకి ఏపీని గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నాయుడుపేట వద్ద అభివృద్ధి చేసిన ూజదీ ఎకోసిస్టమ్ వద్ద సిర్మా, జెట్‌వర్క్, ఎపిటోమ్, సిప్సా టెక్ అనే నాలుగు కంపెనీలు తయారీ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎండ్-టు-ఎండ్ ాజదీ క్లస్టర్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. షిన్‌హ్యూప్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్ టేహూ కిమ్ మాట్లాడుతూ... భారతదేశంలో ఈవీ/ఆటో, హెల్త్‌కేర్, స్మార్ట్ మీటరింగ్ కోసం ూజదీలు, జజూ, జుమీ లు తయారుచేసే అతిపెద్ద ప్లాంట్ ను తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. రూ. 1,595 కోట్లతో ఏర్పాటు చేయబోతున్న ఈ ప్లాంట్ ద్వారా 2,170మందికి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టేహూ కిమ్ తెలిపారు.

## 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలుపై మంత్రులకు ఏపీయూఎస్ కృతజ్ఞతలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర ప్రభుత్వం మెమో-57 అమలు ద్వారా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలుకు చొరవ చూపిన మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు సత్యకుమార్, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్‌కు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు ఏపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓలేటి శాస్త్రి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో కలిసి సచివాలయంలో పలువురు మంత్రులను కలిసి అభినందించారు.

ఈ సందర్భంగా సత్యకుమార్, పయ్యావుల కేశవ్‌తో పాటు అనగాని సత్యప్రసాద్, రాంప్రసాద్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ప్రతినిధులు, ఇదే సానుకూల దృక్పథంతో సీపీఎస్ ఉద్యోగుల సమస్యను కూడా పరిష్కరించి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఏపీ జేఏసీ అమరావతితో నేడు మంత్రుల కమిటీ చర్చలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆర్థిక, సేవా సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టిన ఏపీ జేఏసీ అమరావతిని ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. శుక్రవారం సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో జరిగిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించగా, శనివారం ఉదయం 11 గంటలకు మంత్రుల కమిటీతో అధికారిక చర్చలు నిర్వహించాలని జేఏసీ ప్రతినిధులను ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సానుకూల దృక్పథంతో ఉన్నారని మంత్రులు పేర్కొన్నట్లు జేఏసీ తెలిపింది.

ఏపీ జేఏసీ అమరావతి నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక డిమాండ్ల పరిష్కారంలో జాప్యం కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఈ నెల 12న శ్రీకాకుళంలో, 21న అనంతపురంలో నిర్వహించనున్న ఉద్యమ సన్నాహక సభలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, అయితే ప్రభుత్వం చర్చలకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ, శనివారం జరిగే సమావేశంలో అన్ని అంశాలను సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు.

# ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి..!!

- విజయనగరం ఇంచార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు
- శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరన్న డిఎస్పీ ఎస్.రాఘవులు
- ముందస్తు అనుమతులు పొందకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్న డిఎస్పీ ఎస్.రాఘవులు



(జర్నలిస్ట్ ఫైల్) విశాఖపట్నం జూలై 10 : విజయనగరం సబ్ డివిజనులో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 30 పోలీసు చట్టంను జూలై 10 నుండి ఆగస్టు 8 వరకు అమలు చేస్తున్నామని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు జూలై 9న తెలిపారు.విజయనగరం సబ్ డివిజను పరిధిలో సెక్షను 30 పోలీసు చట్టం అమలులో ఉన్నందున పోలీసుశాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేదమన్నారు. పోలీసుశాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని, అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకొని, శాంతియుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసనలు తెలిపేందుకు ముందుగా విజయ నగరం డిఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని, అనుమతులు పొందాలన్నారు. కావున, ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, ముందస్తు అనుమతులతోనే ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. నిబంధన లను ఉల్లంఘించి ఎవరైనా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు హెచ్చరించారు.

## గన్నవరం కు గత వైభవం తీసుకురావడమే నా లక్ష్యం

-విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : గన్నవరం కు గత వైభవం తీసుకువస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ కమిటీ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ మాట్లాడుతూ తాను ఎప్పుడూ ప్రైవేట్ పంచాయతీలు, సివిల్ సెటిల్మెంట్లు చేయలేదని భూముల వ్యవహారాల్లో ఎలాంటి జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. గత 12 సంవత్సరాలుగా రైతులకు ఉచితంగా మట్టి ఇవ్వని పరిస్థితిని మార్చి, ఇప్పుడు ఉచితంగా మట్టి అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ అక్రమాలు, రికార్డుల తారుమారు, భూదోపిడీ జరిగిన అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మార్వోలు నరసింహారావు, మాధురి హయాంలో జరిగిన వ్యవహారాలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. మర్లపాలెం ప్రాంత రైతుల భూములు 22-ఏ జాబితాలో చేరడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని సరిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఏర్పడ్డాయని, ప్రస్తుతం డబ్బు ఇచ్చే వారు కూడా వెనుకడుగు వేస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. సేల్ డీడ్ చేసిన తర్వాత భూములు తిరిగి ఇవ్వని ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భూ తాకట్టు వ్యవహారాలను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రెవెన్యూ మంత్రిని, ముఖ్యమంత్రిని అసెంబ్లీ వేదికగా కోరినట్లు తెలిపారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ భూముల వివాదాలు, ప్రైవేట్ పంచాయతీలు, సెటిల్మెంట్లలో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. గతంలో జరిగిన విధంగా పనికిమాలిన రాజకీయాలు, వ్యక్తిగత సెటిల్మెంట్లు తన హయాంలో ఉండవని, గన్నవరం నియోజకవర్గంలో అలాంటి వ్యవహారాలకు తావు ఉండదని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

## తప్పిపోయిన వ్యక్తిని 24 గంటల్లో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగింపు పెందుర్తి పోలీసులు..!!



విశాఖపట్నం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న శ్రీ తోట ఉమామహేశ్వరరావు, వయస్సు సుమారు 53 సంవత్సరాలు, 07.07.2026 తేదీన సాయంత్రం సుమారు 4.30 గంటలకు వాకింగ్కు వెళ్తున్నానని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో, ఆయన భార్య శ్రీమతి తోట హేమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 08.07.2026 తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.264/2026 మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ కె. సుమిత్ కుమార్ ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టారు. విచారణలో, తప్పిపోయిన వ్యక్తికి అనారోగ్య కారణాలతో మతిమరుపు (మెమరీ లాస్ ) సమస్య ఉన్నట్లు తెలుసుకొని, ఆయన వెళ్లే అవకాశం ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు నిర్వహించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో, కేసు నమోదు చేసిన 24 గంటల్లోపే, శ్రీ తోట ఉమామహేశ్వరరావు వారిని పెందుర్తి సమీపంలోని ఒక రహదారి పక్కన క్షేమంగా గుర్తించి, వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, వారి సమక్షంలో భద్రంగా అప్పగించారు. తప్పిపోయిన వ్యక్తిని అత్యంత వేగంగా గుర్తించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించినందుకు, శ్రీ తోట ఉమామహేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానిక ప్రజలు పెందుర్తి పోలీసుల సత్వర స్పందనను, చాకచక్యమైన దర్యాప్తును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి: మతిమరుపు లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు బయటకు వెళ్లే సందర్భాల్లో వారి వద్ద గుర్తింపు కార్డు, సంప్రదింపు నంబర్లు ఉంచడం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇలాంటి సంఘటనలను నివారించవచ్చని పెందుర్తి పోలీసులు సూచిస్తున్నారు.

## "అంకాలమ్మ కు జలాభిషేకం"



తాడేపల్లిగూడెం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : జూలై దాటుతున్న వర్షాలు ముఖం చాటేస్తుండడంతో తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు లో అంకాలమ్మ తల్లికి జలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పులమోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో గ్రామంలో ఊరేగింపుగా వచ్చి ఆలయంలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కోనేరు నీటితో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా మే జూన్ నెలలోనే వర్షాలు పడి వరి నాట్లు వేగంగా సాగేవని కానీ ఈ ఏడాది జూలై దాటుతున్న వర్షాలు ముఖం చాట్ చేయడంతో రైతులకు ఇబ్బందిగా ఉందని అమ్మవారి అనుగ్రహంతో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొట్టా వెంకన్న, బొట్ట మునేశ్వరరావు, పొలమోల శ్రీనివాసరావు, బండి సూర్య గణపతిరావు, రుద్ర రామచంద్రరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు, జానా బాల బాలాజీ, గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతలో హై టెన్షన్ ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే మధ్య సవాళ్లు

- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నివాసాల వద్ద పోలీసులు మోహరింపు
- వైసిపి నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు
- మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ , హిందూపురం సమన్వయకర్త దీపిక లను అరెస్ట్ చేసిన పోలీసులు
- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ రోడ్డుమీద బైటాయింపు
- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, మాధవ్ ను అరెస్టు చేసిన పోలీసులు



అనంత పురం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : అనంతపురం నగరంలో గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత నెలరోజుల క్రిందట రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి భద్రత తొలగించడంతో ప్రకాష్ రెడ్డి ,పరిటాల కుటుంబం, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడంతో జీర్ణించుకోలేక ప్రతిపక్షంలో ఉన్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి వన్ ప్లస్ వన్ ఉన్న భద్రతను తొలగించారు. గత వైసిపి ప్రభుత్వంలో తనకు 2o2 గన్ మెన్ లు ఇవ్వడంతోపాటు పోలీసు ప్రొటెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి పెనుకొండ , రాప్తాడు, ధర్మవరం, తాడిపత్రి ప్రాంతాలు ఫ్యాక్షన్ ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి . ప్రస్తుతం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కి గన్ మెన్ లు కంటిన్యూ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం 2024 సంవత్సరంలో అధికారంలోకి వచ్చారు. గత రెండు సంవత్సరాల నుంచి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడంతో జీర్ణించుకోలేక రాప్తాడు నియోజకవర్గంలో ప్రజల్లో ఉన్న ఆదరణ తగ్గించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏడాదికిందట తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వరుసకు బంధువైన మహేష్ రెడ్డి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రెండు సంవత్సరాల క్రిందట సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు మహేష్ రెడ్డి ప్రకాష్ రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నట్లు పలుమార్లు వైసిపి శ్రేణులు ఆరోపించారు. మహేష్ రెడ్డి ఎన్నికల ముందు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లకు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ ఎన్నికల్లో తనను ఓడించడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. మహేష్ రెడ్డి విలాసాలకు అలవాటు పడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పలుమార్లు మహేష్ రెడ్డికి సూచనలు సలహాలు ఇచ్చిన మార్పు రాలేదని భావించారు. మహేష్ రెడ్డి తమ వాడని ఓ ప్రైవేట్ బ్యాంకులో 20 లక్షల డబ్బులు కూడా తోపుదుర్తి కుటుంబం సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల ముందు మహేష్ రెడ్డి పరిటాల కుటుంబానికి మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిసింది. అయితే మహేష్ రెడ్డి తోపు దుర్తి సోదరులపై ఆరోపణలు చేస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పలుమార్లు చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి లపై విమర్శలు చేసిన వాటిని వారు లెక్కచేయకుండా సహాయ సహకారాలు అందిస్తున్నారు. మహేష్ రెడ్డి తండ్రి తన కొడుకు చెడిపోతున్నాడని తోపు దుర్తి సోదరులకు చెప్పుకొచ్చారు. ఎన్నో మార్లు మహేష్ రెడ్డికి ఫోన్లు చేసి మార్పు చెందాలని సూచించిన మహేష్ రెడ్డి వినలేదు. మనస్థాపానికి గురైన మహేష్ రెడ్డి అనంతపురం సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే మహేష్ రెడ్డి తనను చంపుతారని ఇందులో రాజశేఖర్ రెడ్డి ప్రమేయం ఉందని పలుమార్లు బెదిరించారని మహేష్ రెడ్డి ఆత్మహత్యకు తోపు దుర్తీ సోదరులు కారణమని పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో గత రెండు నెలల కిందట తోపు దుర్తి రాజశేఖర్ రెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి నీ కోర్టు కు తీసుకెళ్లడంతో అనంతపురం జిల్లా జడ్జి 14 రోజులు రిమాండ్ కు రాజశేఖర్ రెడ్డిని తరలించారు. ఈ నేపథ్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద రాప్తాడు వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,వైసీపీ నాయకులు , కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని భారీ ఎత్తున తరలివచ్చి ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఒకపక్క ప్రకాష్ రెడ్డి కి గన్మెన్లు తొలగించడం తన సోదరున్ని జైలుకు పంపడం జరిగింది. గత రెండు నెలల నుంచి రాజశేఖర్ రెడ్డి జైలులోని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కడప జిల్లా పొద్దుటూరుకు వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా సింగనమల ప్రాంతంలో కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే కి చెందిన ట్రిప్పరు ప్రకాష్ రెడ్డి కారుకు టచ్ చేసే సమయంలో ఆయన పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు.దీంతో ప్రకాష్ రెడ్డి తనకు పరిటాల కుటుంబం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ల నుంచి ప్రాణహాని ఉందిని చెప్పుకొచ్చారు. దీంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబులు ప్రకాష్ రెడ్డి పై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై నానా దుర్భాషలాడ డం జరిగింది. తనకు ఏడు కోట్లు విలువ చేసే విల్లా ఉందని బెంగళూరులో అక్రమాస్తులు సంపాదించారని రుజువు చేస్తే ఇంటికి వచ్చి నిలదీస్తానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అనడం గురువారం డేట్ లైన్ విధించడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమై గొడవలు జరుగుతాయని ఉద్దేశంతో అప్రమతమై ప్రకాష్ రెడ్డి వద్ద భారీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి మాజీ ఎమ్మెల్యేలు వైసిపి నాయకులు ,కార్యకర్తలు తరలివస్తున్న సమయంలో మాజీ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అనంతపురం నగరంలో రాంనగర్లో టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు నివాసాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలు ధర్నా చేపట్టడం తో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవను పోలీసులు అరెస్టు చేసి వారి కాన్వాయ్ లో పోలీస్ స్టేషన్కు తరలి వచ్చారు. అనంతపురం నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాంనగర్లో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇంటి వద్దకు అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి కూటమి ఎమ్మెల్యేలు ఎంపీలు తరలివచ్చి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును పరామర్శించారు. అనంతపూర్ నగరంలో మూడు గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అనంతపురం నగరంలోపే నిమిషానికి ఏమి జరుగునో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## 15 ఏళ్లుగా నిరంతర సేవా కార్యక్రమాలు..!!

- జర్నలిస్టుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు
- బీటెక్.. ఎం ఎల్ టి .. ఇంటర్ విద్యార్థులకు ఆర్థిక భరోసా
- నలుగురు విద్యార్థులకు 40 వేలు నగదు అందించిన గంట్ల



విశాఖపట్నం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : అక్కయ్యపాలెం జంక్షన్ విశాఖపట్నం .. జర్నలిస్టుల పిల్లలు ఉన్నత విద్యాభ్యాసంలో అద్భుతాలు సృష్టిస్తున్నారని.. దేశ విదేశాల్లో అపార ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి( ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు.. గురువారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లో ఉన్న ఒక ప్రైవేటు కార్యాలయంలో నలుగురు జర్నలిస్టుల పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి తన వంతు ప్రోత్సాహం గా 40 వేలు అందించారు.. నగరానికి చెందిన పాత్రికేయులు పిల్లా సతీష్ బాబు కుమారుడు పిల్లా సిద్ధార్థ బీటెక్ మూడో సంవత్సరం( మెకానికల్ ) విద్యాభ్యాసం సాగిస్తుండగా ప్రతి ఏటా ఫీజు నిమిత్తం గంట్ల శ్రీనుబాబు ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు.. ఈ ఏడాది కూడా 10 వేలు ఫీజు నిమిత్తం అందజేశారు.. అలాగే గాజువాక ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయులు.. పత్రికా సంపాదకులు జాన్ వరబాబు కుమారుడు జాన్ అలెక్స్ప్రభుత్వ కృష్ణ కళాశాలలో ఎం ఎల్ టి రెండో సంవత్సరం విద్యాభ్యాసం సాగిస్తున్నారు.. అలెక్స్ కి కూడా గత ఏడాది ఫీజు 10 వేలు చెల్లించగా .. ఈ ఏడాది కూడా ఫీజు ఇతర ఖర్చులు నిమిత్తం 10 వేలు గంట్ల శ్రీనుబాబు అందజేశారు.. వీరితోపాటు ఇంటర్ విద్యాభ్యాసం సాగిస్తున్న మరో జర్నలిస్ట్ కుమారుడికి 10 వేలు ఫీజులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ కుమారుడు బీటెక్ విద్యాభ్యాసం కోసం 10 వేలు సహాయం అందించారు..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా సుమారు 150 మంది జర్నలిస్టుల పిల్లలకు తాను సొంతంగా ఉపకార వేతనాలు అందజేయడం జరుగుతుందన్నారు.. ఈ ఏడాది కూడా సుమారు 152 మంది జర్నలిస్టులు పిల్లలకు ఉపకార వేతనాలు జూన్ 28న వి.ఎం.ఆర్.డి.ఏ చిల్డ్రన్స్ థియేటర్ లో అందజేశామన్నారు. అయితే ఉన్నత విద్యాభ్యాసం సాగిస్తున్న కొంతమంది నిరుపేద విద్యార్థులకు ప్రతి ఏటా ప్రత్యేకంగా ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు.. ఏడాది పొడవునా కొంతమందికైనా సహాయం అందించాలని భావించి ఇటువంటి విద్యా ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుంది అన్నారు.. అలాగే కొంతమంది జర్నలిస్టులకు అనారోగ్యం.. అత్యవసర పరిస్థితుల దృశ్య తన వంతు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.. హుద్ హుద్ తో పాటు కరోనా సమయంలోను పెద్ద ఎత్తున తన సొంత నిధులు ఖర్చు చేసి జర్నలిస్టులతో పాటు అనాథ.. వృద్ధాశ్రమాలకు. ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు సహాయం అందజేశానన్నారు...జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి తమ వంతు పరిధి మేరకు కృషి చేయడం జరుగుతుందన్నారు.. ఇటువంటి అంశాలకు సంబంధించి యూనియన్లతో సంబంధం లేకుండా.. కుల మతాలకు తావు లేకుండా తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తాను కోరుకుంటున్నట్లు గంట్ల శ్రీనుబాబు తన ఆకాంక్ష వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు 40 వేలు మొత్తం అందించారు..

## "ఈనెల 19న ద్విపుష్కర పంచాంగం ఆవిష్కరణ

పంచాంగకర్త పళ్ళావఝుల శ్రీరామ కృష్ణ శర్మ "



తాడేపల్లిగూడెం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : శాస్త్ర బద్ధమైన సమగ్ర పంచాంగాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ద్విపుష్కర (రజత పంచాంగము )పంచాంగం రూపొందించామని ప్రముఖ వాస్తు సిద్ధాంతి, పంచాంగ కర్త పళ్ళావఝుల శ్రీ రామకృష్ణ శర్మ తెలిపారు. స్థానిక రామారావు పేటలో వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో శర్మ మాట్లాడుతూ "వాస్తవ దృక్సిద్ధ ద్విపుష్కర పంచాంగం (రజత పంచాంగం)ఆవిష్కరణ కార్యక్రమాన్ని జూలై 19న, సాయంత్రం 4గంటలకు తాడేపల్లిగూడెంలో మాగంటి కల్యాణ మండపంలో నిర్వాహిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటాని తెలిపారు. 25 సంవత్సరాల పంచాంగాన్ని 25మంది బాలికలతో ఆవిష్కరణ చేయిస్తామని అన్నారు.బాలికల సంరక్షణ సమాజ బాధ్యతగా అవగాహన కలిగించటం కోసం 25 మంది బాలికలతో ఆవిష్కరణ చేస్తున్నామని తెలియజేశారు.రాష్ట్రం లోని ప్రముఖ పంచాంగ కర్తలు పాల్గొంటారని వివరించారు.భారతీయ సంస్కృతిలో భాగమైన పంచాంగ శ్రవణం, పఠనం తదితర అంశాలను నేటి తరానికి అవగాహన కలిగించి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ శ్రేయోభిలాషులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్‌లో త్రివేణి పాఠశాల విద్యార్థిని ప్రతిభ




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న ప్రతిష్ఠాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్లో చోటు సంపాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపుడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వర మధురిమ కల్చరల్స్, ఖమ్మం ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన "క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం" కార్యక్రమంలో 125 మంది భరతనాట్యం, కూచిపూడి నర్తకులు 30 నిమిషాల పాటు నిరవధికంగా నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రపంచ రికార్డు ప్రయత్నంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న అద్భుత ప్రతిభ కనబరిచి విజయవంతంగా పాల్గొనడంతో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ నుండి అధికారిక ప్రశంసాపత్రాన్ని అందుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## అనంతలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నివాసానికి వెళ్లిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె



అనంత పురం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై తీవ్ర ఆరోపణలు చేసిన వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్..టీడీపీ యువ నేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదు.ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవచ్చు కానీ, రాజకీయాల్లో నైతికవిలువలు హుందాతనం ఎంతో అవసరం.ఇలాంటి వ్యాఖ్యల వల్ల రాజకీయ నేతలపై ప్రజల్లో చులకనా భావం ఏర్పడుతుంది. ఉమ్మడి అనంత జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎంతో మంది రాజకీయ నేతలు మాజీ రాష్ట్రపతినీలం సంజీవరెడ్డి తరిమెల నాగిరెడ్డి, జెసి నాగిరెడ్డి లాంటి మేధావులు కలిగిన ఈ జిల్లాలో ఎంతో రాజకీయ విలువలతో పాలన సాగించారు. అలాంటిది ఈనాడు రాజకీయ విలువలు దిగజారే విధంగా వ్యక్తిగత వ్యాఖ్యలు ఆరోపణలు చేసుకోవడం ఎన్నటికీ మంచిది కాదు. అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాల సంస్కృతి వైసిపిదే. టీడీపీ ప్రతిపక్ష నేత చంద్రబాబును అప్పటి సీఎం జగన్ ప్రభుత్వంలో అక్రమంగా 53 రోజులు జైల్లో పెట్టించిన నీచ సంస్కృతి వైసిపిది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట. రౌడీయిజాన్ని ఫ్యాక్ష నిజాన్ని గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది వైసీపీ ప్రభుత్వమే. రాష్ట్రంలో రౌడీయిజం ఫ్యాక్షన్, గంజాయి నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉక్కు పాదం.పెట్టుబడుల రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది.అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న ఏపీలో అల్లర్లు ,అలజడులు సృష్టించాలని వైసీపీ చూస్తే సీఎం చంద్రబాబు చూస్తూ ఊరుకోరు. శాంతి భద్రతల విషయంలో ఎవరున్నా ,ఎంతటి వారైనా సీఎం చంద్రబాబు ఎక్కడ రాజీపడరు.ఎస్సీ కులానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే పార్టీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు పై అనుచిత వ్యాఖ్యలు సమర్థనీయం కాదు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె.రాజకీయ విలువలు కోల్పోయే విధంగా నీచమైన భాషలతో చేసే వ్యాఖ్యలు భవిష్యత్ భావితరాలకు ఎలాంటి సంకేతాలను ఇస్తుందో వైసీపీ నేతలే సమాధానం చెప్పాలి.ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం వైసీపీ నేతలు పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హితవు పలికారు.

## డిఎంహెచ్ఓ ఈ బి దేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అనంత పురం జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : వైద్య ఆరోగ్యశాఖ , జౌళి శాఖ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలో చేనేత కార్మికులకు "ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం ను తాడిపత్రి నియోజక వర్గం ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి మరియు డిఎంహెచ్వో డాక్టర్ ఈ బి దేవి ,చేనేత శాఖ జిల్లా అధికారి పి వరప్రసాద్, జిల్లా చేనేత అభిరుద్ధి అధికారి బసవరాజు ,సందర్శించి పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో యం ఆర్ ఓ ప్రతాప్ రెడ్డి ,ఇతర మండల అధికారులు పాల్గొన్నారు. హెల్త్ క్యాంపు నందు స్పెషలిస్ట్ డాక్టర్ లు డా సతీష్ కుమార్ ఊపిరితిత్తుల వైద్యులు, డాక్టర్ తేజారెడ్డి చర్మ వ్యాధి వైద్యులు, డాక్టర్ మానస పిజీషియన్, డాక్టర్ జి పి అనిల్ కుమార్,కీళ్ళు ఎముకలు వైద్యులు,,జే వసంత,కంటివైద్య నిపుణులు, డాక్టర్ హిమబిందు,స్త్రీ వైద్య నిపుణులు, పి ఎచ్ సి వైద్యులు డా పరమేష్ , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్ ,టెక్స్టైల్స్ అధికారులు మురళి మోహన్, శ్రీనివాసులు మొదలగుఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు . ఈ వైద్య శిబిరం నందు 266 మంది వైద్య పరీక్షలు చికిత్స లు పొందడం జరిగింది.

## 'రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తాం..!'

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..:

- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి..

- పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల..!!



కోరుకొండ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, అన్నదాతల ముఖాల్లో ఆనందం చూసే వరకు విశ్రమించనని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. గురువారం సీతానగరం మండలం, పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ జిల్లా టీడీపీ ఇంచార్జ్ శ్రీ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, వాటి మరమ్మతులు, పెండింగ్ బిల్లులు మరియు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. దీనిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి , మంత్రి నారా లోకేష్కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితంగా నియోజకవర్గంలో సాగునీటి వసతులు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చినందున, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునీకరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని, రైతులకు సాగునీరు అందించడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ప్రభుత్వ సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని హామీ ఇచ్చారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై సామాన్య భక్తులకే ప్రాధాన్యం

## దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయం సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, సామాన్య భక్తులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించడమే మొదటి ప్రాధాన్యత అని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ స్పష్టం చేశారు.గురువారం ఉదయం ఇంద్రకీలాద్రిపై ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఉన్నతాధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించారు.??ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ రాబోయే శ్రావణ మాసం నాటికి నూతన లడ్డూ పోటు, అన్నదాన భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని దేవస్థానం అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, ఇంద్రకీలాద్రి భవిష్యత్తు అవసరాలను దృష్టి లో ఉంచుకుని రూపొందిస్తున్న 'మాస్టర్ ప్లాన్' తుది నమూనాను ఈ నెల 15 లోపు సిద్ధం చేసి తమకు సమర్పించాలని ఆదేశించారు.?క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కమిషనర్ మొదట నూతన లడ్డూ పోటు నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు ఆశించిన స్థాయిలో వేగంగా జరగకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను స్వయంగా ఇన్నిసార్లు పర్యవేక్షిస్తూ, దిశానిర్దేశం చేస్తున్నా ఇంకా పనులు కొనసాగుతూనే ఉండటం ఏమిటి?" అని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని, యుద్ధప్రాతిపదికన రేయింబవళ్లు (24/7) షిఫ్టుల వారీగా పనులు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ భవనానికి వేసే రంగులు ఆహ్లాదకరంగా ఉండాలని పేర్కొంటూ రంగులు ఎంపిక చేసారు, లడ్డు పోటు ఫ్లోర్ నిర్మాణం పరిశీలన చేశారు.నిధులు, సమయం వృధా చేస్తే సహించేది లేదు అని అన్నారు.అన్నదాన భవన పరిశీలన.?అనంతరం నూతన అన్నదాన భవనాన్ని పరిశీలించిన కమిషనర్ అక్కడ జరుగుతున్న పనులలో తగినంత వేగవంతంగా జరగటం లేదని అభిప్రాయ పడ్డారు. నిర్మాణ పనులు చేసేటప్పుడు వృధా వ్యయాన్ని అరికట్టాలని సూచించారు. ఇక్కడ జరిగే ప్రతి పని భక్తులకు 100% ఉపయోగపడేలా, అత్యంత నాణ్యతతో ఉండాలి. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రావణ మాసంలో ఈ రెండు భవనాలు ప్రారంభమై భక్తుల సేవకు వినియోగపడాలని అన్నారు.రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నాటికి నూతన పోటులోనే ప్రసాదం తయారీ, నూతన భవనంలోనే అన్నప్రసాద వితరణ జరగాలి. ఇది భక్తుల సౌకర్యాలకు సంబంధించిన విషయం, ఇందులో ఎలాంటి అలసత్వాన్ని సహించం" అని కమిషనర్ చెప్పారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు రూపుదిద్దుకుంటున్న ఎలివెటెడ్ క్యూ కాంప్లెక్స్ క్రింది భాగంలో కూల్ డ్రింక్ షాపులు, క్లోక్ రూమ్, ఇతర వాణిజ్య ఏర్పాట్లు చేయడంపై కమిషనర్ తీవ్రంగా మండిపడ్డారు. దీనిపై దేవాలయ అధికారులను అక్కడికక్కడే వివరణ కోరారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన స్థలాల్లో ఇలాంటి వ్యాపార ఏర్పాట్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. "ఇంద్రకీలాద్రిపై ఉన్న ప్రతి అంగుళం స్థలం కేవలం భక్తుల అవసరాలకు, వారి సౌకర్యాలకే ఉపయోగపడాలి. అని అధికారులకు గట్టిగా హితవు పలికారు.?ఈ విస్తృతస్థాయి పర్యటనలో డిప్యూటీ ఈవో కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి రమా,అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఆలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ బిఎల్ఓ లకు సహకరించండి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజలందరూ బిఎల్ఓ లకు సహకరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)--2026 కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని ఫైజర్‌పేట, సెంట్రల్ నియోజకవర్గంలోని అయోధ్యనగర్ లోటస్ ల్యాండ్‌మార్క్, తూర్పు నియోజకవర్గంలోని పటమట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్‌వోలు నిర్వహిస్తున్న విధులు, ప్రజల స్పందన, ఫారాల సేకరణ పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో ప్రతిరోజూ ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి సాధిస్తుండటం అభినందనీయమని అన్నారు. అయినప్పటికీ మిగిలి ఉన్న ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజూ ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేలా అవసరమైన మార్గనిర్దేశం చేస్తూ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌లో మరింత పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలు కూడా బీఎల్‌వోలు తమ ఇళ్లకు వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలని, వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌వో ఏ. రవీంద్రరావు, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌వో వెన్నెల శ్రీనివాస్, బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గత వైసిపి హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు తీసుకుని ఇబ్బందుల్లో పడ్డామంటున్నా రామరాజ్య నగర్ వాసులు





రామ రాజ్య నగర్ నివాసితులకు ఎంపీ కేశినేని చిన్ని భరోసా

విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : విజయవాడలోని ఎంపీ కార్యాలయానికి రామరాజ్యనగర్ కు చెందిన 400 కుటుంబాల నివాసితులు ఎంపీ కేశినేని చిన్ని తో భేటీ అయ్యారు గత వైసిపి హయాంలో రైల్వే స్థలంలో ఇళ్లపట్టాలి కేటాయించారని మరొక రెండు నెలల్లో రైల్వే అధికారులు ఆ స్థలాలను ఖాళీ చేయమంటున్నారని తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపి చిన్ని మాట్లాడుతూ గత వైసిపి హయాంలో వైసీపీ చేసిన తప్పిదం వల్ల ఇప్పుడు 400 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు రైల్వే స్థలమని తెలిసి అలాంటి చోట 400 కుటుంబాలకు వెళ్ళ పట్టాలు ఇచ్చి వారిని దిక్కుతోచని స్థితిలో వదిలేసారని ఇప్పుడు రైల్వే అధికారులు వారిని ఖాళీ చేయమంటే ఎక్కడకు ఆ కుటుంబాలు వెళ్తాయని అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ తో జరిగే సమావేశంలో ఈ అంశాన్ని ప్రధానంగా లేవనెత్తి ఇచ్చిన స్థలాలు రద్దుచేసి వేరే చోట ఇచ్చే అవకాశం ఉంటే కనుక కచ్చితంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అందరి కుటుంబాలకు న్యాయంచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు తో కలసి ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టామని జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉంచి సాధ్యమైనంత మేరకు కుటుంబాలన్నిటికీ న్యాయం జరిగేలా చూస్తామని ఎంపీ తెలియజేశారు. ఒకవేళ కలెక్టర్ ఆమోదించి మారిస్తే మంచి చోట ఇళ్ల పట్టాలి ఇప్పించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తానని భరోసానిచ్చారు. నిర్మాణ దశలో ఉన్న స్థలాలు వదిలి వెళ్ళమంటే ఎవరికైనా బాధగానే ఉంటుంది వైసిపి ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కు పాల్పడింది కాబట్టే ప్రజల ఆగ్రహానికి గురైందని ఎంపీ చిన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, గొల్లపూడి గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు నూతలపాటి నారద, ఏ ఎం సి చైర్మన్ నర్రా వాసు తదితరులు పాల్గొన్నారు

## సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే 72 అడుగుల పంచముఖ వరసిద్ధి మహాగణపతి భారీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ చిన్ని



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : భవానిపురం సితార సెంటర్ ప్రాంతంలో దుండి గణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేసే విధంగా భారీ వినాయక విగ్రహ ఏర్పాటు భూమి పూజ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఎంపీ చిన్ని మాట్లాడుతూ ప్రతి ఏటా ఎకో ఫ్రెండ్లీ విధానంలో భారీ వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తున్న దూశీడి గణేష్ సేవా సమితి వారికి ముందుగా అభినందనలు తెలియజేశారు గతంలో భారీ గణేషుడి విగ్రహాన్ని చూడాలంటే హైదరాబాదులోని ఖైరతాబాద్ వరకు వెళ్లాల్సి వచ్చేదని గత ఆరు వార్షికోత్సవాల నుండి దూండి గణేష్ సేవా సమితి వారు అత్యంత వైభవపేతంగా భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎకో ఫ్రెండ్లీ విధానంతో విగ్రహ ఏర్పాటు విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు అన్ని అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని ఈ విధంగా ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతి ఒక్కరూ ప్రతిష్ట చేసుకొని వినాయక చవితి జరుపుకోవాలని ఎంపీ తెలియజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని 72 అడుగుల పంచముఖ వరసిద్ధి మహాగణపతి భారీ వినాయక విగ్రహ ఏర్పాటు విజయవాడలో చేయడం గొప్ప విషయమని ఎంపీ అన్నారు పర్యావరణహితంగా ప్రతి ఏటా ఇదే విధంగా మహాగణపతి విగ్రహాన్ని దూండి గణేష్ సేవాసమితి వారు ఏ విధంగా నిర్వహిస్తున్నారు అదేవిధంగా ప్రతి చోట ఇదే విధానం అందరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు గత ఏడాది ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అంటే చాలా క్రమశిక్షణతో ఇక్కడ వినాయక చవితి కార్యక్రమం జరుగుతుందని ఎంపీ చిన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి గణేష్ సేవా సమితి సభ్యులు దూండి రాకేష్ గ్రంథాలయ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, దూండి గణేష్ సేవ సమితి సభ్యులు ముక్తేశ్వర రావు పేర్ల రవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లోపాలు లేని ఓటరు జాబితాకు 'సర్' దోహదం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : సర్ కార్యక్రమం ద్వారా లోపాలు లేని సరైన ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యం అవుతుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.గురువారం ఉదయం తూర్పులోని 9వ డివిజన్ లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం తీరును ఎమ్మెల్యే గద్దె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ ఓటరు జాబితాలో 2 లక్షల 98 వేలు మంది ఓటర్లు ఉన్నారని, గత నాలుగు ఎన్నికల్లో లక్షా 86 వేల మంది మాత్రమే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని చెప్పారు. కొంతమంది మరణించడం, చిరునామా మారిన వారందరి పేర్లు ఓటరు జాబితా ఉన్నాయని, ఇప్పుడు ఈ 'సర్' కార్యక్రమం నిర్వహించడం ద్వారా డివిజన్‌లో అసలు ఎంత మంది ఓటర్లు ఉన్నారో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఉద్యోగులు చాలా మంది మరో ప్రాంతానికి బదిలిపై వెళ్ళిన వారు ఉంటారన్నారు. మరణించిన వారి పేర్లు తొలగించి సరైన ఓటరు జాబితాను రూపొందిస్తున్నామని చెప్పారు. ఇక్కడ నుంచి మరో ప్రాంతానికి వెళ్ళిన వారు స్వచ్ఛందంగా వచ్చి వారి వివరాలను బీఎల్‌వోలకు తెలియజేసి పేర్లు తొలగించుకుంటే బీఎల్‌వోలకు పని సులభతరం అవుతుందన్నారు. నిజమైన ఓటరు జాబితాను సిద్ధం చేసి దాని ద్వారా ఓటింగ్ నిర్వహించడం ద్వారా ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉంటుందని గద్దె అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో రేఖ, పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,చెన్నుపాటి క్రాంతిశీర, యలమంచలిలి దేవేంద్ర, చిలకలపూడి నరసింహారావు, పొలమూరి లక్ష్మి, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యపై ఎమ్మెల్యే బొండా ఉమాకు వినతిపత్రం అందజేత



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : అజిత్ సింగ్‌నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కు 16 మంది బాధిత కుటుంబాల సభ్యులు కలిసి తమ భూ సమస్యపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2004--2005 సంవత్సరాల్లో సర్వే నెం. 117/2జలో చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసి గుణదల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని, అన్ని అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు.2023, 2026 సంవత్సరాల్లో సంబంధిత అధికారులు తమ పత్రాలను పరిశీలించి 22-ఏ జాబితా నుంచి తొలగింపు ప్రక్రియలో తమ హక్కులను గుర్తించినప్పటికీ, కొందరు వ్యక్తులు నకిలీ పత్రాల ఆధారంగా తమ స్థలాలను అక్రమంగా ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కుటుంబాలు గత మూడు సంవత్సరాలుగా తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ స్థలాలు తప్ప తమకు వేరే ఆధారం లేదని పేర్కొంటూ జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బొండా ఉమా సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టబద్ధంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారని ఆయన భరోసా కల్పించారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.10 మంది లబ్ధిదారులకు 7.68 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : అజిత్ సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు 60, 62వ డివిజన్లకు చెందిన 10 మంది లబ్ధిదారులకు మొత్తం 7,68,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన సహాయం అందేలా ముఖ్యమంత్రి కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని ఉమా తెలిపారు.ఎమ్మెల్యే కార్యాలయం ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా మారిందని పేర్కొంటూ, ప్రతిరోజూ వచ్చే వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలమని అన్నారు. ప్రజలకు సేవ చేయడం పదవితో వచ్చే హక్కు కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు.సెంట్రల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 550 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, గుణదల రైల్వే గేట్ వద్ద రూ.98.68 కోట్ల ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కావడం చారిత్రాత్మక ముందడుగని ఉమా పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, రానున్న రోజుల్లో మరింత వేగంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, పైడి శ్రీను, జలకం రాజా, కంచి ధనశేఖర్, కంచేటి నాగరాజు, బుగత శ్రీరాములు,బేవర నారాయణ, జటాధర్, నాఎ= తదితరులు పాల్గొన్నారు.

## 'నియోజకవర్గంలో పది వేల మందితో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు ఏర్పాటు..!'

- ఘనంగా కోరుకొండలో స్వర్గీయ వై.ఎస్.ఆర్. జయంతి వేడుకలు..!

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం - భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన పార్టీ శ్రేణులు..



కోరుకొండ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను రాజానగరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని కోరుకొండలోని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటి వద్ద యువజన విభాగం మండల శాఖ నూతన అధ్యక్షులు, కోటి ఎంపీటీసీ సభ్యులు గట్టి వీరప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది వైఎస్సార్ యువత రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో జక్కంపూడి రాజా భారీ కేక్ కట్ చేసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. పేదవాడికి మేలు జరగాలన్న ఆలోచనతో ఐదేళ్ల ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో 500 ఏళ్లలో చేయలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయన పథకాలు, పరిపాలన దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన భౌతికంగా లేకపోవడంతో రాష్ట్రాన్ని విడదీసి గాలికి వదిలేశారని ఆరోపించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అరికట్టారని, శాంతిభద్రతలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. 2029లో మళ్లీ జగనన్న పాలన తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పది వేల మందితో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రానున్న రోజుల్లో అధికార కూటమి పార్టీల వైఫల్యాలను ఎండగడతామని, ఆ కూటమికి కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుందని జోస్యం చెప్పారు. ఈసందర్భంగా జక్కంపూడి రాజా రక్త దానం చేశారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు, పార్టీ నాయకులు బొరుసు బద్రి, అడబాల జగదీష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి ఏసుబాబు, కళ్యాణం రాంబాబు, గనేశుల పోశయ్య, చీంద్రిమ్ శ్రీహరివర్మ, పెదపాటి రమేష్ డాక్టర్ బాబు, యడ్ల గంగ సురేష్, బొండాడ చందు, కోడూరి సత్తిరెడ్డి, నందూరి నాగేశ్వరరావు (టింబర్), అడపా కుమార్, పుల్లి గణ తదితరులు పాల్గొన్నారు.

## 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ యూత్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల

కార్యక్రమంలో పాల్గొన్న కేశినేని చిన్ని,

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



విజయవాడ, జూలై 10 (జర్నలిస్ట్ ఫైల్) : తూర్పు నియోజకవర్గం లోని పటమట హై స్కూల్ లో 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ యూత్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా పోటీలలో పాల్గొన్న బాల బాలికలకు అభినందనలు తెలియజేశారు. ఇంత అత్యద్భుతంగా పోటీలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను సైతం అభినందించారు. దేశంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడలలో బాస్కెట్‌బాల్ ఒకటని ఈ పోటీలు రోజుకు 20 మ్యాచ్లు జరుగుతున్నాయని నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు ప్రతి ఒక్క జట్టు కష్టపడి విజయం సాధించి కప్పు గెలవాలని ఎంపీ చిన్ని ఆకాంక్షించారు అనంతరం ప్రతి టీం సభ్యులతో ఎంపీ చిన్ని కరచాలనం చేస్తూ మాట్లాడారు భవిష్యత్తులో మరిన్ని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు విజయవాడ వేదిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోస్, సెక్రటరీ రాజ్ కుమార్, స్టేట్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ చక్రవర్తి టెక్నికల్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు పటమట హై స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ యలమంచిలి రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ జనాభా వారోత్సవాలను విజయవంతం చేయండి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రపంచ జనాభా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయికాంత్ వర్మ అన్నారు.. ఈ నెల 11 నుంచి 18 వరకు నిర్వహించనున్న ప్రపంచ జనాభా వారోత్సవాల పోస్టర్ ను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. కుటుంబ ఆరోగ్యం, మాతృత్వ సంరక్షణ, కుటుంబ సంక్షేమంపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి. వి. రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి నివాస గృహ పునర్నిర్మాణానికి భూమి పూజ



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నివాస గృహం పునర్నిర్మాణానికి మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రిస్వాములు వారు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. గత ఏడాది తుఫాను కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న విషయం విధితమే. ఈ క్రమంలో ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్న నేపథ్యంలో మఠాధిపతి స్వయంగా నివాస గృహం వద్ద కొబ్బరికాయ కొట్టి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రార్థించారు. సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నివాస గృహాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరుడు దత్తాత్రేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గ్రామ ప్రజలు మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## శేకూరులో డెంగ్యూ వ్యతిరేక అవగాహన ర్యాలీ



**చేబ్రోలు (జర్నలిస్ట్ ఫైల్):** చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని వేజెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కొత్తపల్లి బాబురావు ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగ్యూ నివారణపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే స్వీయ వైద్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ బాబురావు సూచించారు.

తెనాలి యూఎల్‌బీ మలేరియా సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన 3సీ (జప్తవషిఎ, జశ్రీముఖ, జశీజవతీ) విధానాన్ని పాటించి నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా ఏడిస్ దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. అనంతరం గ్రామంలో డెంగ్యూ నివారణ ప్రతిజ్ఞ నిర్వహించగా, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన డిసివోకు ఘన సత్కారం



**కడప (జర్నలిస్ట్ ఫైల్):** వైయస్సార్ కడప జిల్లా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకులాలకు నూతన డిసిఒగా బాధ్యతలు చేపట్టిన డి జయ కడప జిల్లా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల ఒప్పంద అధ్యాపకులు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మున్నెల్లి గురురత్నం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కడప సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నందు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలవతో ఘనంగా సత్కరించారు అనంతరం అసోసియేషన్ నాయకులు డిసిఒ కు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఒప్పంద అధ్యాపకుల లెక్చరర్స్ యొక్క సమస్యలను వారు ఎదుర్కొంటున్న అంశాలను వారికి వివరించగా డిసిఒ సానుకూలంగా స్పందించి అతి త్వరలో ప్రతి అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గురుకుల ఒప్పందపు అధ్యాపకులు లెక్చర్స్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ నాగరాజు రఘురామరాజు తిరుపాల్ జ్యోతి కమల షకీలా భాను తదితరులు పాల్గొన్నారు.

# 42వ డివిజన్ లో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- పెండింగ్ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్‌లోని ఎస్‌వీఎన్ కాలనీ, నవభారత్ నగర్, వికాస్ నగర్ ప్రాంతాల్లో దాదాపు రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42వ డివిజన్ లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. గతంలో కార్పొరేషన్ పరిధిలో అనేక మంది కాంట్రాక్టర్లు బ్లాక్‌లిస్ట్ కావడం వల్ల టెండర్లు పూర్తయినా పనులు ముందుకు సాగలేదని తెలిపారు. ప్రస్తుతం అన్ని పరిపాలనా, సాంకేతిక సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

స్థానిక ప్రజలతో మాట్లాడినప్పుడు తాగునీటి సరఫరాపై కొంత అసంతృప్తి వ్యక్తమైందని, కొన్ని ప్రాంతాల్లో పాత పైప్‌లైన్ల కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుతో పాటు మరో నెల రోజుల్లో నీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ప్రజలు సూచించినట్లుగా 24 గంటల నాణ్యమైన తాగునీటి సరఫరా అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

శానిటేషన్ సమస్యలపై కూడా స్థానికులు దృష్టికి తీసుకువచ్చారని, అవసరమైన చోట సిబ్బందిని పెంచి పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డివిజన్‌లో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుజ్జి, డివిజన్ అధ్యక్షుడు లంకా ఉదయ్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 'ఒక నెల-ఒక నియోజకవర్గం' కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం

- అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వినతులు స్వీకరిస్తారు: ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



**గుంటూరు/ఫిరంగిపురం(జర్నలిస్ట్ ఫైల్):** దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, ఇతర ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'ఒక నెల--ఒక నియోజకవర్గం--నాలుగు సందర్శనలు' కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. తాడికొండ నియోజకవర్గంలో రెండో విడత కార్యక్రమాన్ని శుక్రవారం ఫిరంగిపురం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాలకు వచ్చి సమస్యలను స్వీకరించి పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రెవెన్యూ సమస్యలతో పాటు తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై వచ్చే వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇప్పటికే ప్రతిపాడు నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తయిందని, తాడికొండ నియోజకవర్గంలో తొలి విడతను తాడికొండ గ్రామంలో నిర్వహించగా, రెండో విడతను ఫిరంగిపురంలో చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి నాగసాయి కుమార్, పీజీఆర్ఎస్ సమన్వయ అధికారి గంగరాజు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్

- 720 చలానాలు.. రూ.4.74 లక్షల జరిమానా విధింపు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతను మెరుగుపర్చడం, ట్రాఫిక్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం లక్ష్యంగా గురువారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వంకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ట్రాఫిక్ అమలు డ్రైవ్ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు 31 బ్లాక్‌స్పాట్లు, మరో 21 కీలక ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మొత్తం 720 చలానాలు నమోదు చేసి రూ. 4,74,080 జరిమానా విధించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించని వారిపై 250 కేసులు, ట్రిపుల్ రైడింగ్‌కు 53, ప్రమాదకర డ్రైవింగ్‌కు 28, రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌కు 16, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 16, మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురిపై, మైనర్ల డ్రైవింగ్‌కు మూడు కేసులు నమోదు చేయగా, ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై 198 కేసులు నమోదు చేశారు.

ట్రాఫిక్ అమలుతో పాటు జిల్లా వ్యాప్తంగా 15 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 220 మంది డ్రైవర్లు, 85 మంది విద్యార్థులు, 415 మంది సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మొత్తం 720 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకపోవడం, అలసట లేదా నిద్రమత్తులో డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు పనిచేయాలి

- అభివృద్ధి సూచికల్లో గుంటూరును అగ్రగామిగా నిలపాలి: కలెక్టర్ సాయికాంత్ వర్మ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విధానంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచి, వారి సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థంగా అమలు చేసి అభివృద్ధి సూచికల్లో గుంటూరు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్య, పంచాయతీ, విద్యుత్, పౌర సరఫరాలు, కాలుష్య నియంత్రణ మండలి, ఐసీడీఎస్, జీజీహెచ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



- గ్రీవెన్స్ డేలో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొని, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బంది నుంచి వ్యక్తిగత, సేవా సంబంధిత సమస్యలు, బదిలీలు, పదోన్నతులు, సెలవులు, వైద్య అవసరాలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలించిన ఎస్పీ, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా విధి నిర్వహణలో మరింత సామర్థ్యం, అంకితభావం పెరుగుతాయని తెలిపారు. బదిలీలు, ఇతర పరిపాలనా నిర్ణయాలు పారదర్శకంగా, శాఖ అవసరాలు, ఖాళీలు, నిబంధనలను పరిగణనలోకి తీసుకుని చేపడతామని పేర్కొన్నారు. సిబ్బంది ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, ప్రజలతో మర్యాదగా మెలగడం, క్రమశిక్షణ, సమయపాలనతో విధులు నిర్వర్తించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

- పలనాడులో రూ.4.65 లక్షల అపరాధ రుసుము విధింపు

**పల్నాడు (జర్నలిస్ట్ ఫైల్):** విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాలు సంయుక్తంగా పలనాడు జిల్లా దాచేపల్లి రూరల్ సెక్షన్ పరిధిలోని అలుగుమల్లిపాడు, ఎరికేపల్లి, గామలపాడు, కట్రపాడు, మదీనపాడు, రామాపురం, రాజేంద్రనగర్, ఇల్లంపేట, బత్రుపాలెం, తక్కెల్లపాడు, తంగేడ, పొందుగుల, ముత్యాలంపాడు, సరంగిపాలెం, శ్రీనగర్ తదితర గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాయి. జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ పి. విజయకుమార్ ఆధ్వర్యంలో 50 బృందాలుగా ఏర్పడిన అధికారులు, సిబ్బంది 3,600 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం, అనుమతికి విరుద్ధంగా వినియోగం, అదనపు లోడ్ వినియోగం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. మొత్తం 142 మందిపై రూ. 4.65 లక్షల అపరాధ రుసుము విధించినట్లు అధికారులు తెలిపారు.

విద్యుత్ మీటర్లకు సీలు తప్పనిసరిగా ఉండేలా వినియోగదారులు నిర్ధారించుకోవాలని, సీలు దెబ్బతిన్నా లేదా ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, భారత విద్యుత్ చట్టం-2003లోని నిబంధనల ప్రకారం చౌర్యం నిర్ధారణైతే కఠిన చర్యలు, జరిమానాలు, పునరావృతమైతే అరెస్టు, రిమాండ్‌తో పాటు ఆస్తుల జప్తు వరకు చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యంపై సమాచారం ఉన్నవారు 9440812262, 8639741050 నంబర్లకు లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.

## తాడేపల్లిలో గంజాయి సేవిస్తున్న ఏడుగురు అరెస్ట్



- 70 గ్రాముల గంజాయి స్వాధీనం..
- సరఫరాదారుడి కోసం గాలింపు

**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్):** తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు తాడేపల్లి సీఐ పి. వీరేంద్రబాబు నేతృత్వంలో నులకపేట గ్రామ పరిధిలోని ఓ బార్ సమీపంలో నిర్వహించిన దాడిలో నిందితులు పట్టుబడ్డారు.

ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్టయిన వారిలో కొందరిపై గతంలోనూ గంజాయి, ఇతర నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

విచారణలో నిందితులు మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ కేసును మంగళగిరి నార్త్ డీఎస్పీ సి. హెచ్. మురళీకృష్ణ పర్యవేక్షణలో తాడేపల్లి సీఐ పి. వీరేంద్రబాబు, ఎస్ఐ సి. హెచ్. వెంకట సాయికుమార్, పోలీసు సిబ్బంది ఛేదించారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# గుంటూరులో విస్తృతంగా ఆర్.టి.ఐ ప్రధాన కమిషనర్ తనిఖీలు

- కార్యాలయాల్లో ఆర్.టి.ఐ ప్రక్రియను పరిశీలించిన ప్రధాన కమిషనర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఆర్టీఐ చట్టం ప్రభుత్వ పారదర్శక పాలనను ప్రజలకు తెలియడానికి రూపొందించిన చట్టమమని, చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు నిర్దేశిత సమాచారం గడువులోగా ఇవ్వాలని, చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జిల్లా పరిషత్, జిల్లా విద్యా శాఖ, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలలో సిటిజన్ చార్టర్, అధికారుల వివరాలతో కూడిన బోర్డ్ లను పరిశీలించి, ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1)బి ప్రకారం రిజిస్టర్ల నిర్వహణపై పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అప్పీలేట్ అథారిటీ అధికారులతో సమీక్షించి, రిజిస్టర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత ఆర్టీసి కాలనీలోని వార్డ్ సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, శుక్రవారం ఆర్టీఐ కమిషనర్లు అందరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టం 4 (1)బి సెక్షన్ అమలుని నేరుగా పరిశీలించారన్నారు. విజయవాడ, గుంటూరులో పరిశీలించామని, అందులో భాగంగా గుంటూరులో నగరపాలక సంస్థ, ఇతర కార్యాలయాల్లో రిజిస్టర్లు, అనెగ్జలరీలు నిర్వహణ, చట్ట అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. వార్డ్ సచివాలయాల్లో కూడా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

ప్రభుత్వ పారదర్శక పాలన ప్రజలకు తెలిసేందుకు ఏర్పడిన చట్టాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు కూడా చట్టపరంగా అర్జీలకు ఇవ్వాల్సిన సమాచారం నిర్దేశిత గడువుకి ముందే ఇవ్వాలని ఆదేశించారు. కొన్ని శాఖలు, విభాగాల్లో లోపాలు గుర్తించామని, ప్రభుత్వ అధికారులు సహకరించాలన్నారు. చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల పిఐఓలకు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్గిస్తామని తెలిపారు. సమాజానికి మేలు చేసేలా ఉండే సమాచారాన్ని కోరే వారికి గడువులోగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అలా కాకుండా కొందరు చట్టాన్ని అడ్డం పెట్టుకొని అధికారులను ఇబ్బంది పెట్టడం, అమాయక ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెడుతూ దుర్వినియోగం చేస్తున్నారని గుర్తించామని, అటువంటి వారిపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జి. సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఒహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ విష్ణు, మేనేజర్ బాలాజి బాష, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. హెచ్. కృష్ణ, పిఐఓలు, అప్పీలేట్ అధికారులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## శని, ఆదివారాలు ప్రత్యేక ఓటరు శిబిరాలు




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఓటరు ప్రత్యేక సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని శని, ఆదివారాలు రెండు రోజులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని చెప్పారు. ఎస్.ఐ.ఆర్ ను నిర్దేశిత సమయంలో పూర్తి చేయుటకు అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి అపార్ట్మెంట్ లో ఉన్న ప్రతి ఒక్కరిని సంప్రదించడం జరుగుతుందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించినప్పటికీ వివరాలు సక్రమంగా లేక తిరస్కరిస్తే వారికి జూలై 14వ తేదీ తరువాత విచారణ చేపట్టి వివరాలుతో సంతృప్తి చెందితే ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.

జిల్లాలో 62 వేల ఓటర్లను అందుబాటులో లేనివారు (అబ్సెంట్), ఇతర ప్రాంతాలకు వెళ్ళినవారు (షిఫ్టెడ్), మరణించినవారు (డెడ్), డూప్లికేట్, ఇతర దేశస్థులు (ఫారినర్ లు) క్రింద ఉన్న ఓటర్లు క్రింద గుర్తించడం జరిగిందని వివరించారు. బుక్ ఎ కాల్ విధానంలో బి.ఎల్.ఓకు ఫోన్ చేయవచ్చని అన్నారు. రాజకీయ పార్టీలు తమ బి.ఎల్.ఎ లు క్రియా శీలంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఎస్.ఐ.ఆర్ పట్ల చక్కగా పనిచేస్తుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, కాంగ్రెసు పార్టీ ప్రతినిధి బోట్ల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు కంచర్ల శివరామయ్య, ఎన్.ఓంకార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి వై పిచ్చి రెడ్డి, జన సేన పార్టీ ప్రతినిధి త్రినాథ్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా.టి. సేవ కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతన గండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వై వి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగర జేపీసీ ఆవిర్భావం




○ **చైర్మన్‌గా చింతల కళ్యాణ్ కుమార్, కార్యదర్శిగా వై. శ్యాంబాబు ఎంపిక**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ఏపీ జేఏసీ పిలుపు మేరకు, జిల్లా జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరులో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) నగర కమిటీని ఏర్పాటు చేశారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ హాల్‌లో జరిగిన సమావేశంలో నగర జేఏసీ చైర్మన్‌గా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నగర అధ్యక్షుడు చింతల కళ్యాణ్ కుమార్, కార్యదర్శిగా ఎస్టీయూ నాయకుడు వై. శ్యాంబాబు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఖజానాదారు, కార్యవర్గ సభ్యులతో కూడిన నూతన కమిటీని ప్రకటించారు.

కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా, నగర ప్రతినిధులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన జేఏసీ చైర్మన్ చింతల కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కాంట్రాక్ట్ నర్సులకు మెడికల్, చైల్డ్ కేర్ సెలవుల మంజూరు, గ్రంథాలయ సంస్థలకు తగిన బడ్జెట్ కేటాయించి సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి సమన్వయంతో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రేషన్ మాఫియాకు పశ్చిమలో తావులేదు



○ **అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు: ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం వద్ద ఇటీవల అర్ధరాత్రి అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న డివిజన్ అధ్యక్షుడు ఉల్లి గోపాల్‌తో పాటు పార్టీ నాయకులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం తీవ్ర నేరమని అన్నారు. ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గత ఎనిమిది నెలలుగా అధికారులకు సూచిస్తున్నప్పటికీ కొందరు డీలర్లు ఇప్పటికీ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇటీవల నల్లగుంటలో 150 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ట్రక్కును పార్టీ నాయకులు పట్టుకున్న ఘటనలో సంబంధిత వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

రేషన్ దుకాణాల పేరుతో షాడో డీలర్లు, సిండికేట్లు అక్రమ వ్యవస్థను నడుపుతున్నట్లు గుర్తించామని, వారిపై ఇకపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని అధికారులను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ మాఫియా, అక్రమ రవాణా, సిండికేట్ వ్యవస్థపై పోలీసులు, సంబంధిత శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ గుంటూరు పశ్చిమలో రేషన్ బియ్యం అక్రమాలకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పేదల హక్కులను కాపాడటంలో రాజీ ఉండదని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏపీ మోడల్ పుష్కర గ్రామంగా తీపర్రు : మంత్రి కందుల దుర్గేష్

○ **2027 గోదావరి పుష్కరాలకు ముందే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం**





**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నిడదవోలు నియోజకవర్గంలోని తీపర్రు గ్రామాన్ని రాష్ట్రంలోని మోడల్ పుష్కర గ్రామంగా, స్థానిక ఘాట్‌ను మోడల్ ఘాట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. తదేకం ఫౌండేషన్ సహకారంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు జూలై 11న తీపర్రులో నిర్వహించే 'మా గోదావరి సంకల్ప్' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. సంక్రాంతి నాటికి మోడల్ గ్రామ అభివృద్ధి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గోదావరి తీరంలోని ఇతర గ్రామాల్లోనూ ఇదే తరహా నమూనాను అమలు చేస్తామని పేర్కొన్నారు.

తదేకం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తీపర్రును ప్లాస్టిక్ రహిత, కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. గ్రామ చెరువు పునరుద్ధరణ, ఘాట్ అభివృద్ధి, వీధి దీపాలు, హెరిటేజ్ స్ట్రీట్‌లు, రెండు సెల్ఫీ పాయింట్లు, 25 హోమ్‌స్టేలు, కయాకింగ్ వంటి అడ్వెంచర్ క్రీడలు, ప్రత్యేక లోగో, స్లోగన్ రూపకల్పనతో పాటు స్థానిక చరిత్రను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, గ్రామస్థుల సహకారం కారణంగానే తీపర్రును తొలి మోడల్ ఘాట్‌గా ఎంపిక చేసినట్లు వివరించారు.

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2027 గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. పుష్కరాల నాటికి నిడదవోలు నియోజకవర్గంలోని ఘాట్లను సుందరీకరించి భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తీపర్రు అభివృద్ధికి ముందుకొచ్చిన తదేకం ఫౌండేషన్ సేవలను అభినందించిన మంత్రి, ప్రభుత్వం–స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన, పర్యావరణహిత పుష్కరాల నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన 'స్వచ్ఛ గోదావరి––పవిత్ర పుష్కరాలు' సంకల్పానికి తీపర్రును ఆదర్శ గ్రామంగా నిలబెడతామని స్పష్టం చేశారు.

## 'భారత్ రైజింగ్ ఇన్ మోదీ ఎరా' గ్రంథం బీజేపీ జాతీయ గ్రంథాలయానికి అందజేత

○ **దేశ అభివృద్ధి గాథలో నా రచనకు చోటు దక్కడం గర్వకారణం : డా. కిలారు దిలీప్**






**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సాధించిన అభివృద్ధి, పరివర్తనను ప్రతిబింబించే "భారత్ రైజింగ్ ఇన్ మోదీ ఎరా" గ్రంథం మూడు ప్రతులను భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలోని జాతీయ గ్రంథాలయానికి అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి, గ్రంథ రచయిత డా.కిలారు దిలీప్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రగతి ప్రస్థానాన్ని నమోదు చేస్తున్న జాతీయ గ్రంథాలయంలో తన రచనకు స్థానం లభించడం గర్వకారణమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ సాధించిన అభివృద్ధి, సంస్కరణలు, సుశాసనం, ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ పెరిగిన విధానాన్ని ఈ గ్రంథంలో వివరించినట్లు చెప్పారు.

భారత అభివృద్ధి గాథను భవిష్యత్ తరాలకు చేరవేసే విలువైన గ్రంథాలయానికి తన రచనను అందించే అవకాశం రావడం ఆనందంగా ఉందని డాక్టర్ కిలారు దిలీప్ పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మోదీ నాయకత్వం తీసుకొచ్చిన మార్పులను ఈ గ్రంథం ద్వారా పాఠకులకు అందించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. జాతీయ గ్రంథాలయంలో ఈ గ్రంథం పరిశోధకులు, విద్యార్థులు, పాఠకులకు ఉపయోగపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు యువతకు ఆదర్శం: బీజేపీ నేతలు




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ యువజన విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు తుంగ యశ్వంత్ ఆధ్వర్యంలో శుక్రవారం పుల్లడికుంటలోని మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా కళాశాల విద్యార్థులతో హాల్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే ఆర్టికల్–370 రద్దు సాధ్యమైందని పేర్కొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశభక్తి, జాతీయ సమగ్రత, జాతీయ ఏకత్వం కోసం ఆయన సాగించిన ఉద్యమాలే జమ్మూ–కాశ్మీర్ పూర్తి స్థాయిలో భారతదేశంలో అంతర్భాగంగా మారేందుకు దోహదపడ్డాయని వివరించారు. "ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు ఉండకూడదు" అనే సిద్ధాంతంతో ఆయన చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ముఖర్జీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, ఉపాధ్యక్షులు మేడూరి యశ్వంత్, రామాచార్యులు, కార్యదర్శులు మణిదీప్ రాజా, రాధాకృష్ణ, రామిశెట్టి గోపి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధారా అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించాలి

○ **'మీ కోసం' ప్రజల వినతుల స్వీకరణలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదేశం**



**వేమూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతంగా పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "మీకోసం (పీజీఆర్ఎస్)" ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం కొల్లూరు మండలంలో శుక్రవారం విజయవంతంగా జరిగింది. కొల్లూరు గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వయంగా స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించారు.

రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి వినతిపై ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజలతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల వినతులపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని సూచించారు.

కార్యక్రమంలో కొల్లూరు మండలానికి చెందిన కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ వేదికపై మెరిసిన అమరావతి వనిత వినీల





**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాజధాని అమరావతికి చెందిన దొప్పలపూడి వినీల అంతర్జాతీయ అందాల పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి తెలుగు మహిళ ప్రతిభను ప్రపంచ వేదికపై చాటారు. అమెరికాలోని ఫ్లోరిడాలో జూన్ 27 నుంచి జూలై 4 వరకు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ప్యూర్ ఇంటర్నేషనల్ గ్లోబల్ బ్యూటీ పేజెంట్‌లో పాల్గొన్న ఆమె, యునైటెడ్ కింగ్‌డమ్, ఐర్లాండ్, గ్రీస్, పశ్చిమ ఆఫ్రికా, హైటి, అమెరికా తదితర దేశాల ప్రతినిధులతో కలిసి పోటీపడి విశేష గుర్తింపు పొందారు. రూప సౌందర్యంతో పాటు వ్యక్తిత్వం, నాయకత్వం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. అంతకుముందు మిసెస్ తెలుగు యూఎస్ఏ––2026 పోటీలకు ఎంపిక కావడంతో పాటు మిసెస్ తెలుగు గుడ్‌విల్ అంబాసిడర్ బిరుదును సైతం సొంతం చేసుకున్నారు.

తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురం మూలాలు కలిగిన వినీల, అంజమ్మ––నరసింహారావు దంపతుల కుమార్తె. గుంటూరులో పెరిగి చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసిన ఆమె 2016లో ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లి ప్రస్తుతం బిజినెస్ ఇంటెలిజెన్స్ (బీఐ) డెవలపర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే జాతీయ, అంతర్జాతీయ స్థాయి అందాల పోటీల్లో పాల్గొంటూ విజయాలు సాధిస్తున్నారు. ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతి, తెలుగు మహిళా ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా చాటిన వినీలకు కుటుంబ సభ్యులు, చలపతి విద్యాసంస్థల యాజమాన్యం, ప్రవాస భారతీయులు, అమరావతి, గుంటూరు ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అవగాహన సదస్సు



○ **డాక్టర్ ఏఎస్ రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జూలై 12న గుంటూరులో నిర్వహణ**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** డాక్టర్ ఏఎస్ రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షపై అవగాహన కల్పించే సదస్సు జూలై 12న గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి గుంటూరు––కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ, డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ అందించిన డాక్టర్ ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో టెట్ పరీక్షకు సంబంధించిన పూర్తి అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సదస్సుకు హాజరయ్యే ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, మాజీ డీసీఈబీ కార్యదర్శి తిరుమలేష్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పి. సాయి విశ్వనాథ్, పి. లలితబాబు, వేణుగోపాల్, రమేష్, కె.వి. రాఘవులు, టి. శ్రీనివాస్, టి. రవి తదితరులు శుక్రవారం ఆవిష్కరించారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## జూలై 14 ఫ్యాప్టో ర్యాలీ

○ **పికెటింగ్‌కు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలిరావాలి : ఆప్టా**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జూలై 14న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ర్యాలీ, కలెక్టరేట్‌ల ఎదుట పికెటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాశ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.జి. మెహది పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా పీఆర్సీ అమలు, ఐఆర్ ప్రకటించడం, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపు, పెండింగ్ బకాయిల విడుదల వంటి అంశాలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు.

ఫ్యాప్టో చేపట్టిన ఆందోళనల తర్వాత మాత్రమే ప్రభుత్వం కొన్ని పరిమిత చర్యలు తీసుకుందని, ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన ఆర్థిక డిమాండ్ల పరిష్కారానికి అందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. వాట్సాప్‌లో మాత్రమే స్పందించే వారిగా కాకుండా ఉద్యమంలో పాల్గొనే వారిగా జూలై 14న ర్యాలీ, పికెటింగ్‌కు హాజరై నిరసన గళాన్ని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆప్టా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఆలపాటి చొరవతో ఆపన్న కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత



○ **ముఖ్యమంత్రి సహాయనిధితో రూ.80 వేల ఆర్థిక సాయం**

○ **తెనాలిలో బాధిత కుటుంబానికి చెక్కు అందజేత**

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్):** ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మరో బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత అందింది. తెనాలి నియోజకవర్గంలోని తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామానికి చెందిన ఘంటసాల ధనలక్ష్మి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (లెటర్ ఆఫ్ క్రెడిట్–ఎల్‌ఓసీ) నుంచి రూ. 80 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబానికి రూ. 80 వేల చెక్కును అందజేశారు.

ఈ ఆర్థిక సాయం తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో మంజూరైనట్లు తెలిపారు. వైద్య చికిత్సకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపద సమయంలో ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకారం అందించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగలకుదురులో మహిళా దారుణ హత్య

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్):** తెనాలి మండలం అంగళకుదురు గ్రామంలోని శ్రీనగర్ కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధం అనుమానంతో భర్త తన భార్యను కత్తితో దారుణంగా హత్య చేసిన సంఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.

పోలీసులు, స్థానికుల ప్రాథమిక సమాచారం మేరకు.. తెనాలికి చెందిన మన్నెపల్లి నరేంద్రబాబు అలియాస్ నాని, నూజెండ్ల కు చెందిన మన్నే సంధ్యారాణి దంపతులు. వీరికి పదేళ్ల క్రితం వివాహం కాగా ఇద్దరు కుమారులు ఉన్నారు. నరేంద్రబాబు సిగరెట్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్నిపోషిస్తున్నాడు.

శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న సంధ్యారాణిపై నరేంద్రబాబు కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మృతురాలి జుట్టును కూడా కత్తిరించినట్లు సమాచారం. ఘటన అనంతరం ఇంటికి బయట నుంచి గడియ పెట్టి, హత్యకు ఉపయోగించిన కత్తితో నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. సమాచారం అందుకున్న తెనాలి రూరల్ పోలీసులు క్లూస్ టీంతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలను సేకరించారు.

మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలపై, కుటుంబ కలహాలు, అక్రమ సంబంధం అనుమానానికి సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణ ఘటన అంలకుదురు గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467